క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

హసన్‌పర్తి: మరమ్మతుల కారణంగా చింత గట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఏరియాల్లో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. భద్రకాళినగర్, కోమటిపల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఈక్రమంలో వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

విద్యార్థికి ఎన్‌ఆర్ఐ చేయూత

మామునూరు: ఖిలా వరంగల్ మండలం బొల్లికుంటకు చెందిన ఓ ఆటోడ్రైవర్ కుమార్తె పీ.సౌజన్య.. హర్యానా ఎస్ఐటీలో ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఉన్నత చదవు కోసం సౌజన్య ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ఓరుగల్లు హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మచ్చిక రాజు అమెరికాలో ఉంటున్న తన బాల్య మిత్రుడికి సమాచారం ఇచ్చారు. దాంతో ఎన్ఆర్ఐ ముందుకు వచ్చి విద్యార్థికి ఆర్థిక చేయూతనందించారు.

అంధులు, అనాథ ఆశ్రమాలకు అండగా ఉంటాం..



వరంగల్: ఆటోనగర్‌లోని లూయిస్ బ్రెయిలీ ఆదర్శ అంధుల పాఠశాలతో పాటు కాశిబుగ్గ సొసైటీ కాలనీలోని మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమానికి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఆటోనగర్‌లోని అంధుల పాఠశాల, అనాథ ఆశ్రమాలకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ప్రధాన కార్యదర్శి మడూరి వేదప్రకాశ్, చాంబర్ ప్రతినిధులు సాగర్ల శ్రీనివాస్, అల్లె సంపత్, హరినాథ్, శ్రీనివాస్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి



హన్మకొండ: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద 10రోజులుగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న దీక్షలకు మంద శ్యామ్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ రాష్ట్ర నాయకులు బొట్ల కార్తీక్, వరంగల్ రీజియన్ సెక్రటరీ కన్నం సునీల్, నాయకులు రాజేశ్వరి, జన్ను అనిల్, మాదారపు రవికుమార్, సాత్విక్, శ్రీకాంత్, కిరణ్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడికి 121 రకాలతో మహా నైవేద్యం



ఖిలా వరంగల్: కృష్ణాష్టమి సందర్భంగా వరంగల్ శివనగర్‌లోని వాసవి లేన్‌లో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు ఓరుగంటి విమల, రాంగోపాల్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర చార్యుల నేతృత్వంలో కృష్ణుడి విగ్రహానికి గురువారం పూజలు చేశారు. ఈక్రమంలో 121 రకాలతో తయారు చేసిన మహా నైవేద్యాలను ఓరుగంటి విమల సమర్పించారు. పూజా కార్యక్రమంలో సోమ వందన, చంద్రకళ, లక్ష్మి, రావికంటి శ్రీదేవి, త్రివేణి, శైలజ, బెజగం రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఆ ప్రైవేట్ పాఠశాలపై చర్య తీసుకోవాలి



విద్యారణ్యపురి: ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజు కూడా కొనసాగుతున్న హనుమకొండ నక్కలగుట్టలోని ఓ ప్రైవేట్ పాఠశాలపై చర్య తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి దొగ్గె ల తిరుపతి, సహాయ కార్యదర్శి చిరంజీవ డిమాడ్ చేశారు. ఈమేరకు హనుమకొండ డీఈఓ ఎండీ.అబ్దుల్ హైకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సరైన సదుపాయాలు కల్పించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.

అలరించిన ఆబాల గోపాలం

శ్రీకృష్ణాష్టమి, గోకులాష్టమిని పురస్కరించుకుని నగరవ్యాప్తంగా ప్రజలు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు సందడి చేశారు. పలు పాఠశాలల్లో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే, ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ క్యాంపు కార్యాలయంలో ఉట్టి కొడుతున్న చీఫ్‌విప్ కుమారుడు కృష్ణవ్ భాస్కర్



రాంనగర్‌లో శ్రీకృష్ణుడికి పూజలు చేస్తున్న భక్తులు



కృష్ణుడి వేషధారణలో బాలుడు



హంటర్‌రోడ్డులోని అవంతి హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



చిన్ని కృష్ణుడితో తల్లి యశోద



హనుమకొండ బాలసముద్రంలోని శ్రీనివాస్ గురుకుల్ పాఠశాలలో..









కృష్ణుడి వేషధారణలో చిన్నారులు



వరంగల్: కృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు



శివనగర్‌లో గోపిక, కృష్ణుడి వేషధారణలో..



మడికొండలోని మాస్టర్జీ పాఠశాలలో..



వరంగల్ కాశిబుగ్గలోని స్టాండర్డ్ హైస్కూల్‌లో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



కాజీపేట వెస్లీ పబ్లిక్ స్కూల్‌లో గోపికల వేషధారణలో..



కాజీపేట రైల్వే కాలనీలో..



పెగడపల్లిలో..



కరీమాబాద్ న్యూ కౌటిల్యాస్ ఎస్ఏ హైస్కూల్‌లో గోపిక, కృష్ణుడి వేషధారణలో చిన్నారులు

సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



స్టాలిన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

వరంగల్ అర్బన్: సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. ఈమేరకు తమిళనాడు డీఎంకే పార్టీ మంత్రి ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మను వరంగల్ చౌరస్తాలో నాయకులు గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ, అల్లం నాగరాజు ఆధ్వర్యంలో గురువారం దహనం చేశారు. కార్యక్రమంలో కుసుమ సతీష్ బాబు, రత్నం సతీష్ షా, రఘునారెడ్డి, కనుకంట్ల రంజిత్, శ్రీనివాస్‌గుప్తా, ఆడెపు వెంకటేష్, కోమాకుల నాగరాజు, ఓం ప్రకాష్ కొలారియా, మాచర్ల దీన్‌దయాళ్, బండి సుజాత, గోవింద్‌సింగ్, ఒంటెల ప్రసాద్, చిలువేరు రాజేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

కాజీపేట: పలు పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈమేరకు కాజీపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ గురువారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రంజిత్ కుమార్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, నాయకులు ఎండీ.సోని, సయ్యద్ సర్వర్, మహమూద్, పాము రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నాయిని రాజేందర్‌కు టికెట్ ఇవ్వొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్

నయీంనగర్: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాశనానికి కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి కారణమని, ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వొద్దని కాంగ్రెస్ నేత మొరతోటి అనిల్‌కుమార్ అన్నారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అనిల్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎవరూ ఎదగకుండా నాయిని అణగదొక్కుతున్నారని వాపోయారు. నిఖార్సైన కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులకు టికెట్ ఇవ్వకుండా అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో హనుమకొండ కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించిన ఘనత ఆయనదేనని ఎద్దేవా చేశారు. నాయినిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. రాజేందర్ రెడ్డికి టికెట్ ఇస్తే డిపాజిట్ కూడా రాదని అన్నారు.

అసత్య ఆరోపణలు చేస్తే ఖబడ్దార్



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

నయీంనగర్: తమ నాయకుడు నాయిని రాజేందర్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, మహిళా సెల్ అధ్యక్షురాలు బంక సరళ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజీజ్ మీర్జా హెచ్చరించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్న కాంగ్రెస్‌పార్టీకి చెందని వాళ్లు కూడా రాజేందర్ రెడ్డి పేరుప్రతిష్టలకు నష్టం చేయడానికి యత్నిస్తున్నారని తెలిపారు. 20 ఏళ్లుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను రాజేందర్ రెడ్డి కాపాడుకుంటున్నారని వివరించారు. కార్యక్రమంలో నాయకులు రహీమున్నీసా, బంక సంపత్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన



హసన్‌పర్తి: ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు



కాజీపేట సెంటర్‌లో..

హసన్‌పర్తి: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండల కేంద్రంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడి రాములు మాట్లాడుతూ పదేళ్లల్లో నిత్యావసర వస్తువుల ధరలు 50శాతం నుంచి 2వేల శాతానికి పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

కాజీపేట సబ్ పోస్టాఫీస్ వద్ద..

కాజీపేట: కాజీపేట సబ్ పోస్టాఫీస్ సెంటర్‌లో సీపీఎం కార్యకర్తలు గురువారం ఆందోళన చేశారు. పార్టీ మండల కమిటీ సభ్యుడు జంపాల రమేష్ ఆధ్వర్యంలో రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఓరుగంటి సాంబయ్య, మల్లేశం, గడ్డం అశోక్, జయరాజు, అలీ, జస్వంత్, గణేష్, భారతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



వెంకట్రామ జంక్షన్‌లో నాయకుల సంబరాలు



సంఘీభావ యాత్రలో జంగా రాఘవరెడ్డి

కాశిబుగ్గ: దేశంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా వెంకట్రామ జంక్షన్‌లో పార్టీ నాయకులు గురువారం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, జంగం ప్రభాకర్, ఆకోజు జగన్నాథచారి పాల్గొన్నారు.

'జంగా' సంఘీభావ యాత్ర

హన్మకొండ చౌరస్తా: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గురువారం సంఘీభావ యాత్ర నిర్వహించారు. హనుమకొండలోని వేయిస్తంభాల గుడి వద్ద ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది.

సంక్షిప్తంగా

కొనసాగుతున్న కాంట్రాక్టు లెక్చరర్ల దీక్షలు



కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలన భవనం ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు గురువారం కొనసాగాయి. వారికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ బొంద్యాలు సంఘీభావం తెలిపి మాట్లాడారు. అనేక ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు లెక్చరర్ల జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుడు భిక్షపతి మాట్లాడారు. దీక్షలో డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ రఘునందన్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ కూర్చున్నారు. దీక్షలకు చిర్ర రాజు, చందులాల్, ఆర్‌డీ.ప్రసాద్, మధుకర్‌రావు, నాగయ్య మద్దతు తెలిపారు.

సివిల్ సప్లై రాష్ట్ర చైర్మన్‌ను కలిసిన ఎఫ్‌సీఐ డైరెక్టర్

హసన్‌పర్తి: సివిల్ సప్లై రాష్ట్ర చైర్మన్ రవీందర్ సింగ్‌ను కరీంనగర్‌లోని ఆయన నివాసంలో ఎఫ్‌సీఐ రాష్ట్రస్థాయి బోర్డు సభ్యుడు బూర సురేందర్‌గౌడ్, నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవీందర్‌సింగ్‌కు బొకే అందించారు.

ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు చీఫ్ విప్ సహకారం కావాలి

కాజీపేట: ఫాతిమానగర్ సెంటర్‌లో తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సహకారం తీసుకుందామని కార్పొరేటర్ ఎలకంటి రాములు అన్నారు. కాజీపేట 61వ డివిజన్ వడ్డేపల్లి ట్యాంక్‌బండ్‌పై గురువారం ఏర్పాటు చేసిన అఖిలపక్షం కమిటీ సమావేశంలో ఐలమ్మ జయంతి, వర్ధంతిలను ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, నార్లగిరి రమేష్, సమ్మయ్య, గడ్డం అశోక్, చిలువేరు మహేష్, రామస్వామి, మనోహర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నృత్యోత్సవం



వరంగల్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో బజ్జూరి ఆర్గనైజేషన్, కృష్ణ సొసైటీ, కాకతీయ మ్యూజిక్ అకాడమీల ఆధ్వర్యంలో వరంగల్ స్టేషన్‌రోడ్డులోని రాధాకృష్ణ గార్డెన్స్ (మహేశ్వరి గార్డెన్స్)లో శ్రీకృష్ణ జన్మాష్టమి సంగీత నృత్యోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి, బజ్జూరి పూర్ణచందర్, ఆచార్య తిరుపతయ్య, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ శివ నాగయ్య, లక్ష్మణచారి, సూత్రపు అభిషేక్, బజ్జూరి పావని తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సు వాల్‌పోస్టర్ విడుదల

హసన్‌పర్తి: అక్టోబర్ 6, 7వ తేదీల్లో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న స్కోపస్ ఇండెక్స్ అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, ఈసీఈ విభాగం ప్రొఫెసర్ రమాదేవి, కన్వీనర్లు డాక్టర్ రాముడు, డాక్టర్ సౌజన్య, ప్రొఫెసర్ డాక్టర్ రఘోత్తంరెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కాజీపేట: క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ వాల్‌పోస్టర్లను కాజీపేట మండలం సోమిడి గ్రామ శివారులోని నేతాజీ ఫార్మసీ కళాశాల ఆవరణలో కళాశాల డైరెక్టర్ ఏనుగుల రాకేష్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉన్న నేపథ్యంలో కంపెనీలు కల్పించే ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.బాబరావు, ప్లేస్‌మెంట్ సెల్ ఇన్‌చార్జ్ డాక్టర్ టీ.శ్రీకాంత్, డాక్టర్ ఎండీ.రవూఫ్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఖిలా వరంగల్: వరంగల్ 40వ డివిజన్ కరీమాబాద్ దసరా రోడ్డులో సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కంపెనీ ఇంజనీర్ రామినేని గోపాల్, మోహనాజ్ ఖానమ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో మరణించిన మడిపల్లికి చెందిన ముంజ కొమురెల్లి, పెసరు లక్ష్మీనర్సు కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం పరామర్శించారు. అలాగే, అనారోగ్యంతో బాధపడుతున్న అదే గ్రామానికి చెందిన ప్రశాంత్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ విజయ్, ఎంపీటీసీ సభ్యుడు ఇంద్రయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబానికి ఓదార్పు

మామునూరు: ఖిలా వరంగల్ మండలం బొల్లికుంటకు చెందిన మాజీ ఎంపీటీసీ ఎల్లగౌడ్ అనారోగ్య సమస్యతో గురువారం మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను ఎంపీ పసునూరి దయాకర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, కార్పొరేటర్ గద్దె బాబు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ సోల్తి భూమాత, తుమ్మ రవీందర్‌రెడ్డి తదితరులు పరామర్శించారు.

బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి



డీఈఓ వాసంతికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

కాశోజీ సెంటర్ : బదిలీల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, స్పౌజ్ కేటగిరీ బదిలీల్లో జియోట్యాగ్‌ను అమలు చేయాలని, ప్రత్యేక కేటగిరీలో దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వర్ధెల్లి సతీష్‌కుమార్, కాసుల శైలేంద్రకుమార్ కోరారు. ఈమేరకు వరంగల్ డీఈఓ వాసంతికి వారు వినతిపత్రాన్ని అందజేశారు.